క్లుప్తంగా

అబ్బమ్మకు నివాళి



పసునూర్‌లో మృతురాలి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్

నాగారం : పసునూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ ఏగూరి మంజుల అమ్మమ్మ కమటం అబ్బమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పానుగంటి నర్సింహారెడ్డి, ఎల్మకంటి సోమన్న, చిత్తలూరి వెంకటయ్య, పంది శ్రీను, పాదిల నరేష్, పాదిల వెంకన్న, శోభన్‌బాబు, ప్రశాంత్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శిగా రణధీర్ రెడ్డి



రణధీర్ రెడ్డిని సన్మానిస్తున్న ఉద్యోగులు

తిరుమలగిరి : సూర్యాపేట జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీగా తిరుమలగిరి చెందిన కె.రణధీర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లాజర్, మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తకు పరామర్శ



లింగయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పులుసు లింగమల్లయ్య ఇటీవల విద్యుదాఘాతానికి గురై గాయపడ్డారు. దీంతో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గురువారం ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు మున్న మల్లయ్య, బత్తుల సాయిలుగౌడ్, చూడి లింగారెడ్డి, బత్తుల విద్యాసాగర్, కనకటి మహేష్, నర్సింగ్ నాయక్ తదితరులు ఉన్నారు.

మున్నూరుకాపు సంఘం ఇన్‌చార్జ్‌గా మహేందర్



నియామకపత్రం అందుకుంటున్న మహేందర్

తుంగతుర్తి : మున్నూరుకాపు సంఘం నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్‌గా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి గాజుల మహేందర్ గురువారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్‌లోని మున్నూరుకాపు సంఘం అపెక్స్ కమిటీ సమావేశంలో మున్నూరు కాపు సంఘం అపెక్స్ కమిటీ చైర్మన్ పుట్టం పురుషోత్తం, మాజీ మంత్రి జోగు రామన్న, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యులు విఠల్, మీసాల చంద్రయ్యల చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఒకే వార్డులో చేర్చాలని వినతి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఆవాస గ్రామాలైన తుంగగూడెం, కంచుగట్లగూడెంలోని కొంతభాగం ఓటర్లను ఒకే వార్డులోకి చేర్చాలని కోరుతూ గ్రామ మాజీ వార్డు సభ్యుడు కమటం రాజు గురువారం పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తుంగగూడెం, కంచుగట్లగూడెంలోని కొంతభాగం ఓటర్లు పలు వార్డులలో ఉన్నారని తెలిపారు. వీరందరినీ ఒకే వార్డుగా పరిగణనలోకి తీసుకొని ప్రత్యేక వార్డుగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

డిపో ఏర్పాటు చేయాలి

తిరుమలగిరి : తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని బస్ డిపో సాధన సమితి సభ్యులు గురువారం నల్లగొండలో ఆర్టీసీ జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బస్సు డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య, పాషా, వేల్పుల లింగయ్య, రమేష్, రాములు, నరేష్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చెరువు శిఖంలో నిర్మాణాలు

- గ్రామాల్లో అన్యాక్రాంతమవుతున్న చెరువులు, కుంటలు
- పట్టించుకోని అధికారులు



మామిడాలలో చెరువు శిఖంలో నిర్మించిన ఇళ్లు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలో చెరువులు, కుంటలు అన్యాక్రాంతమవుతున్నాయి. ఒకప్పుడు చెరువులు, కుంటలు విశాల భూభాగంలో నిండు కుండలా ఉండేవి. కానీ రోజు రోజుకూ ఆ భూములు ఆక్రమణలకు గురవుతూ తగ్గిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తిరుమలగిరి మండలంలోని చెరువు శిఖాలలో ఎఫ్‌టీఎల్(ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలోనే ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. అధికారులు పట్టించుకోకపోవడంతో దీనిని అలుసుగా తీసుకున్న కొంత మంది చెరువులు, కుంటలను ఆక్రమించి యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. మరి కొంత మంది ఈ భూములను ఆక్రమించి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు గుంట చొప్పున అమ్ముకుంటున్నారు.

జరుగుతున్న తీరు ఇది..

ప్రభుత్వ ఆస్తులే కదా.. అవి ఏమైతే మాకేంటి అన్నట్లుగా అధికారులు ఉంటే కబ్జాలు, ఆక్రమణలు ఎక్కువయ్యాయి. చివరకు చెరువులను కూడా వదలడం లేదు. ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో వేలాది ఎకరాలను కేటాయించి చెరువులను ఏర్పాటు చేస్తే ఇప్పుడు పెద్ద పెద్ద చెరువులన్నీ మాయమవుతున్నాయని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలగిరి మండల పరిధిలోని మామిడాల గ్రామంలో సర్వే నంబర్ 161లో 16.25 గుంటల విస్తీర్ణంలో చెరువు ఉంది. ఈ చెరువు పక్కనే తొర్రూరు– తిరుమలగిరి ప్రధాన రహదారి ఉండటంతో చెరువు భూమిలోనే కొద్ది మంది నిర్మాణాలు చేపడుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చినా అవి ఏమీ పట్టించుకోకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయి. అలాగే వెలిశాల గ్రామంలో సర్వే నంబర్ 308లోని చెరువులో 94 ఎకరాల 21 గుంటల ఆయకట్టు ఉంది. ఈ చెరువు శిఖంలో కూడా యథేచ్ఛగా కొంత మంది నిర్మాణాలు చేపట్టారు. వీటితోపాటు మండలంలోని పలు చెరువులు, కుంటలు కూడా ఆక్రమణకు గురవుతున్నాయి. ఈ ఆక్రమణలపై ఫిర్యాదు చేస్తున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కనిపించని హద్దులు..

సాధారణంగా గ్రామాల్లో చెరువులు, కుంటలకు ఇరిగేషన్ అధికారులు హద్దులు నిర్ణయిస్తారు. కానీ మండలంలోని ఏ చెరువులు, కుంటలకు కూడా హద్దులు లేకపోవడంతో కొంత మంది యథేచ్ఛగా ఆక్రమణలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో భూముల ధరలు బాగా పెరగడంతో ఆక్రమణలు ఎక్కువైపోతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా చెరువులు, కుంటలను పరిరక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

హద్దులు నిర్ణయిస్తాం

మండలంలోని చెరువులు, కుంటల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తాం. ఎఫ్‌టీఎల్ లోపు ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు. త్వరలోనే అన్ని చెరువులు, కుంటలకు సర్వే చేయించి హద్దులు వేయిస్తాం.

– సత్యనారాయణ, డీఈ

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

పెన్‌పహాడ్ : ఓటర్ల జాబితాపై ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు, మార్పులు, చేర్పుల విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలు, ఏఆర్ఐ అజీజ్ ఉన్నిసా, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ నిర్మించాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

తిరుమలగిరి : తొండ గ్రామ బస్టాండ్ వద్ద తిరుమలగిరి – తొర్రూర్ ప్రధాన రహదారిపై అండర్‌పాస్ నిర్మించాలని గురువారం గ్రామస్తులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. రోడ్డుకు ఇరువైపులా పాఠశాలలు, కాలనీలు ఉన్నాయని అన్నారు. రోడ్డు దాటాలంటే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అండర్‌పాస్ నిర్మించి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సోమనారాయణ, ఏసీ రెడ్డి, మల్లయ్య, రవి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో అండర్‌పాస్‌తో ఇబ్బందులు

తిరుమలగిరి : తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో సూర్యాపేట–జనగామ హైవే పైన ఏర్పాటు చేసే అండర్‌పాస్‌తో ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం ఇప్పుడిప్పుడే వ్యాపార పరంగా అభివద్ధి చెందుతున్న క్రమంలో తెలంగాణ చౌరస్తాలో హైవేపై అండర్‌పాస్ ఏర్పాటు చేయడంతో పాత గ్రామానికి ఎక్స్ రోడ్డుకు అడ్డంగా గోడ కట్టినట్లుగా ఉంటుందని తెలిపారు. సూర్యాపేట–జనగామ, వలిగొండ–తొర్రూర్ రోడ్డుకు ఇరువైపులా ఎంతో మంది చిరు వ్యాపారులు చిన్నచిన్న షాపులు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అండర్‌పాస్‌తో వ్యాపారాలు దెబ్బతింటాయని, సుమారు 300 కుటుంబాలు వీధిన పడతాయని పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



తుంగతుర్తిలో అరెస్టయిన నాయకులు

తిరుమలగిరి : రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ చేయాలని గురువారం ప్రజా భవన్ ముట్టడి పిలుపు నేపథ్యంలో మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో కందుకూరి ప్రవీణ్, భూషిపాక ఉదయ్, రంజిత్, ఎర్ర సందీప్ తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్ : రుణమాఫీ కాని రైతులతో చలో ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బీఆర్‌ఎస్ నాయకులను ఏఎస్ఐ జానకిరాములు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఒగ్గు గోపి, గుడిపూరి రవి ఉన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించాలి

తుంగతుర్తి : అక్రమ అరెస్టులను ప్రతి ఒక్కరూ ఖండించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. రుణమాఫీ కోసం ప్రజా భవన్ ముట్టడికి వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులను గురువారం మండల కేంద్రంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్, నాగమల్లు, వెంకన్న, యాకునాయక్ తదితరులు ఉన్నారు.

మద్దిరాల : పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ అన్నారు. ప్రగతి భవన్ ముట్టడి నేపథ్యంలో బీఆర్‌ఎస్ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మల్యాల నర్సయ్య, పొన్నం పెద్ద గండయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



పెన్‌పహాడ్ : స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎంఈఓ నకిరేకంటి రవి



అర్వపల్లి : కొమ్మాల జెడ్పీహెచ్ఎస్‌లో స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న సంధ్యారాణి

పెన్‌పహాడ్ : 8వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పథకం మంచి అవకాశమని పెన్‌పహాడ్, సూర్యాపేట మండలాల ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ అందజేసి మాట్లాడారు. ఎన్‌ఎంఎంఎస్ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి, 10వ తరగతి, ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం రూ.12వేల స్కాలర్‌షిప్ అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ అందజేసిన దాత, సూర్యాపేట జిల్లా టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం డి. క్రిష్ణప్రసాద్, ఎస్. రాములు, రఫియా, బి. భిక్షం, పి. వెంకటేశ్వర్లు, ఎస్‌కే మహబూబ్ అలీ, పద్మ, పవిత్ర, రాజ్యలక్ష్మి, క్రిష్ణయ్య, ఆనందభాస్కర్, పీడీ రవికుమార్, మనోహర్, హన్మంతు, శ్రీధర్, సుదర్శన్ పాల్గొన్నారు.

మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్(ఎన్‌ఎంఎంఎస్) ఉపకార వేతనాల పరీక్షల కోసం సిద్ధమయ్యే విద్యార్థులు ఉచితంగా అందించే మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి కోరారు. మండల పరిధిలోని కొమ్మాల జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం టీపీయూఎస్ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఎన్‌ఎంఎంఎస్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బండారు శేఖర్, ఉపాధ్యాయులు భాస్కర్, స్నేహరాణి, సూర్య, మాధవి, హరీష్, లింగయ్య, మంగమ్మ, శ్రీను, సైదులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై రాజకీయ నాయకులతో సమీక్ష



అర్వపల్లిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన ఎంపీడీఓ



నాగారంలో..



నూతనకల్‌లో..

అర్వపల్లి : గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం రూపొందించిన ఓటరు జాబితా ముసాయిదాపై గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓ తుమ్మల పవన్‌కుమార్ సమావేశమయ్యారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, సీహెచ్. లక్ష్మణ్, వివిధ పార్టీల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఓటరు జాబితాకు సంబంధించి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.లాజర్, మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు, ఎంపీఓ భీం సింగ్, వివిధ పార్టీల మండల అధ్యక్షులు నరేష్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటరు జాబితాపై మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ లాలు తెలిపారు. గురువారం వారు మాట్లాడారు. గ్రామ పంచాయతీల వారీగా ప్రచురించిన జాబితాలపై ఏమైన అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వరకు తెలియజేయాలని సూచించారు. స్వీకరించిన అభ్యంతరాలను ఈ నెల 26 లోగా పరిష్కరించి, 28న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, బీఎస్పీ నాయకులు నాగరాజు, తెలంగాణ జన సమితి నాయకులు బి. గోపి తదితరులు పాల్గొన్నారు.

21 వరకు అభ్యంతరాల స్వీకరణ

నాగారం : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 13న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ జాబితాలపై ఈ నెల 21 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు ఎంపీడీఓ ధార శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముసాయిదా ఓటరు జాబితాపై ఏమైన అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించాలని సూచించారు. అనంతరం వివిధ పార్టీల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కె.మారయ్య, సూపరింటెండెంట్ ముత్తయ్య, వివిధ పార్టీల నాయకులు ఆకుల బుచ్చిబాబు, తొడుసు లింగయ్య, కూరం వెంకన్న, సంపేట కాశయ్య, చిప్పలపల్లి నాగార్జున, కడియం కుమార్, పులుసు శేఖర్, పేరాల శ్రీనివాస్, ఎర్ర రాంబాబు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటరు జాబితాపై మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ సునీత తెలిపారు. జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వరకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : ముసాయిదా ఓటరు జాబితాపై గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సంతోష్ కుమార్ మాట్లాడారు. ఓటరు జాబితాలో అభ్యంతాలు ఉంటే లిఖిత పూర్వకంగా సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఈ నెల 21వ తేదీలోగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, ఎంపీఓ దయాకర్, సిబ్బంది, పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : గ్రామ పంచాయతీ ఓటరు జాబితా ముసాయిదాపై అభ్యంతరాలను 21వ తేదీలోగా తెలపాలని ఎంపీడీఓ హసీం అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ లిస్ట్ ప్రదర్శనపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్ కుమార్, ఎంపీఓ రాజేష్, రాజకీయ పార్టీల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



చివ్వెంలలో..



పెన్‌పహాడ్‌లో..



ఆత్మకూరులో..

పోషణ లోపం లేకుండా చూసుకోవాలి



పోషణ్ అభియాన్‌లో పాల్గొన్న జిల్లా అధికారి నర్సింహారావు, మహిళలు

అర్వపల్లి : పోషణ లోపం లేకుండా గర్భిణులు, బాలింతలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కె.నర్సింహారావు అన్నారు. అర్వపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం జరిగిన పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోషణ లోపం ఏర్పడితే మహిళలు అనారోగ్య సమస్యలకు గురవుతారని చెప్పారు. ఈ నెల 30వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణయ్య, సీడీపీఓ శ్రీజ, సూపర్‌వైజర్ అనిత, అంగన్‌వాడీ టీచర్లు నవనీత, రాధ, ధనలక్ష్మి, సునంద, శివరంజని, నాగమణితోపాటు మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం



కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ఆత్మకూరు(ఎస్) : పేదలు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్వ విద్యార్థుల సేవా సమితి ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల రంగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో శ్రీశంకర కంటి ఆస్పత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కంటి పరీక్షల శిబిరానికి 165 మంది హాజరుకాగా 84 మందిని శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సేవా సమితి ట్రస్ట్ బాధ్యులు ఎస్‌కే సైదులు, బత్తుల దామోదర్ రెడ్డి, పోరండ్ల సత్తయ్య, బోళ్ల సోమిరెడ్డి, తంగెళ్ల వీరారెడ్డి, మహంకాళి కృష్ణమూర్తి, నగిరి పర్వతాలు, గొట్టిముక్కల గోపాల్ రెడ్డి, శ్రీ శంకర కంటి ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

నాగారం : రుణమాఫీ కాని రైతులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.కృష్ణకాంత్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఇప్పటి వరకు రేషన్ కార్డు లేకపోవడం, కుటుంబ నిర్ధారణ కాకపోవడం వంటి కారణాలతో రైతు రుణమాఫీ కాని వారు 488 మంది ఉన్నారని తెలిపారు. వీటిలో 343 మంది వివరాలు సేకరించి స్వీయ చిత్రం, ధ్రువీకరణ పత్రంతోపాటు ఆన్‌లైన్ చేశామన్నారు. మిగిలిన 145 మంది కూడా తమ పూర్తి వివరాలను యాప్‌లో నమోదు చేయించుకోవాలన్నారు.

తిరుమలగిరిలో స్వచ్ఛతా హీ సేవా

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శాగంటి అనసూయ రాములు కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ఉన్న పాఠశాలలో గురువారం విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 5వ వార్డులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పీటీసీ కొరపెడత అవిలయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఈ పథకం అర్హత కాపీలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ పథకం కింద ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌ను రూ.500కు అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పుప్పాల నర్సింహారావు, లింగంపల్లి వీరయ్య, శ్రీకాంత్, అరిగె సందీప్, చంద్రు, మహిళలు పాల్గొన్నారు.

వానరాల విహారం.. రహదారుల దిగ్బంధం



అర్వపల్లి : అర్వపల్లిలో రహదారులపై కోతులు గుంపులుగా తిరుగుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గురువారం వానరాల కారణంగా నకిరేకల్-తానంచర్ల హైవేపై చాలా సమయంపాటు వాహనాలు నిలిచిపోయాయి.



అర్వపల్లిలో సూర్యాపేట-జనగామ హైవేపై..

భూములను ఆక్రమిస్తే చర్యలు



ఎస్సారెస్పీ కాలువ ఆక్రమిత భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. గురువారం మద్దిరాల మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కాలువను పరిశీలించారు. కాలువ వెంట ఉన్న భూములను పలు చోట్ల పక్క రైతులు ఆక్రమించుకుంటున్నారని, అటువంటి వ్యక్తులపై చర్య తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఏఈ శ్రీకాంత్, ఆర్ఐ వహీద్, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.